


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 18 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


### ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే

# తమ లక్ష్యం



- కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనేనా..
- మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టు ఉన్నట్లా?: రేవంత్ రెడ్డి
- అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా
- ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- పథకాల అమలులో పారదర్శంగా వ్యవహరించాలని ఆదేశించామన్న ముఖ్యమంత్రి
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతోందని వెల్లడి

హైదరాబాద్

తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిద్దుకుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. - మిగతా2లో

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు

- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తా
- ఈ బిల్లు కోసం లోక్ సభలో పోరాటం చేయాలని మోదీను కోరతా
- 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టాం



## నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది

- ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదు
- బీజేపీ ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ వారిని దోచుకుంటుంది
- పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే

## రాజీవ్ యువ వికాసం పథకం



హైదరాబాద్.

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. సీఎం రేవంత్ తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నాతాధికారలు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. సుమారు 5 లక్షల మంది నిరుద్యోగ యువత కోసం రూ. 6వేల కోట్ల రాయితీ రుణాలు ఇవ్వనున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి సుమారు రూ. 4 లక్షల వరకూ రాయితీ రుణం కేటాయించే అవకాశం ఉంది. దరఖాస్తులను ఏప్రిల్ 5వ తేదీ వరకూ ఆహ్వానించనున్నారు. ఆపై అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 2 వతేదీన రాయితీ రుణాలను మంజూరు చేయనుంది ప్రభుత్వం.

## 'అంత మాట అంటారా?.. పిల్ల చేష్టలు వద్దు'



- పబ్లిక్‌లో ఏది పడితే అది మాట్లాడాతానంటే ఇక్కడ కుదరదు
- చీఫ్ మినిష్టర్ రాష్ట్రంలో అత్యద్భుతంగా పరిపాలన సాగిస్తున్నారు
- అటువంటి నాయకుడ్ని ఔరంగజేబుతో పోలుస్తారా?
- ఇది కచ్చితంగా ఖండించాల్సిన అంశమే



## ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా?

- కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు
- కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు
- 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు

హైదరాబాద్

ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. - మిగతా2లో

### కొత్త రేషన్ కార్డుల కోసం

# తప్పని నిరీక్షణ

- గణతంత్ర దినోత్సవం రోజున ఎంపిక చేసిన గ్రామాల్లో పంపిణీ
- మిగతా గ్రామాల్లో దరఖాస్తుదారుల ఎదురుచూపులు
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా ముందుకు సాగని ప్రక్రియ



హైదరాబాద్

గణతంత్ర దినోత్సవాన ఎంపిక చేసిన గ్రామాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేసి మురిపించారని, తరువాత ఆ ఊసే ఎత్తడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26న జిల్లాలోని 31 గ్రామాల్లో 1066 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అప్పటికే కొత్త కార్డుల కోసం జిల్లా వ్యాప్తంగా 81,148 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ లెక్కన 80వేల మందికి పైగా దరఖాస్తుదారులు తమకు కార్డు ఎప్పుడొస్తుందనే ఎదురుచూస్తూనే ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొత్తకార్డుల పంపిణీకి బ్రేక్‌పడిందని కొన్నాళ్లపాటు చెప్పుకొచ్చినప్పటికీ.. ప్రస్తుతం కార్డులు అందజేసేందుకు ఏం అడ్డంకి ఉందని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఏ సంక్షేమ పథకానికైనా ప్రభుత్వం రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో నూతన కార్డులు జారీ చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం గత ఎనిమిదేళ్ల కాలంలో పలుమార్లు పౌర సరఫరాలశాఖ - మిగతా2లో



### కులం గురించి మాట్లాడితే

## సహించేది లేదు

- ఎవరైనా కుల వివక్ష గురించి మాట్లాడితే సహించేదిలేదన్న నితిన్ గడ్కరీ
- కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని సూచన
- కులం, మతం, భాష ఆధారంగా ఎవరూ గొప్పవారు కాలేరన్న గడ్కరీ

## కీళ్ల నొప్పుల చికిత్సలో మరో అధ్యాయం

### జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించిన అపోలో

హైదరాబాద్

శస్త్ర చికిత్స అవసరం లేకుండానే కీళ్ల నొప్పులు మాయం చేసే కార్యక్రమాన్ని అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా ప్రారంభించింది. జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మార్చి 17న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహసంగా జరిగింది. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఇది ఒక వరమనే చెప్పుకోవచ్చు. బాధితుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శస్త్రచికిత్స అవసరం లేకుండానే దీనిని రూపొందించారు. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, వాపు సమస్యలు, స్నాయువు గాయాలతో బాధపడుతున్న రోగుల అవసరాల తీర్చేలా డిజైన్ చేశారు. అసౌకర్యం కలగకుండా, శస్త్ర చికిత్స - మిగతా2లో




## వందే భారత్ స్పీడ్ వేగం ఎందుకు తగ్గుతోంది?

- హైస్పీడ్ రైలు సగటు వేగం ఎందుకు తక్కువగా ఉంది
- ప్రభుత్వ ప్రణాళిక.. రైలు వేగంతో నడిపేందుకు ఏం చర్యలు తీసుకున్నారు
- రైలు వేగం ఇంజిన్‌పై మాత్రమే ఆధారపడి ఉండదు
- రైలు నడిచే ట్రాక్‌పై సైతం ఆధారపడి ఉంటుంది
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



# పాడి రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 17:** పాడి రైతుల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వర్షాధార పంటలపై నే ఆధారపడే రైతన్నలు ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమపై ఆధారపడి రైతన్నలు బ్రతుకుతున్నారని, అలాంటి పాడి రైతులను ఇబ్బందులకు గురి చేయటం బాధాకరమన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పాల ఉత్పత్తి జరిగేది ఆలేరు నియోజకవర్గమని నార్ముల్ (మదర్)డైరీ, విజయ డైరీ ఆస్తులను అమ్మకానికి పెట్టడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలకు బోనస్ ఇవ్వకుండా ఉన్న పాలరేట్లను తగ్గించిందని, తక్షణం పాడి రైతుల బకాయిలు చెల్లించి సబ్సిడీతో పశువులకు దాన బస్తాలు ఇవ్వాలన్నారు. భూగర్భ జలాలు తగ్గడంతో బోరుబావులు ఎండిపోయి వరి పంటలు ఎండిపోతున్నాయని, వరి పంట నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు ఎకరానికి నలభై వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ లో రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ



అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో రైతు సమస్యలను పరిష్కరించకపోతే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నందగంగేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పూల హనుమంతు, ఉపాధ్యక్షులు మాసపేట రాజు, సురేష్ జిల్లా నాయకులు తోట మల్లయ్య, తునికి దశరథ, సుంకరి సృజన్, కళ్లెం రాజు, జాలపు సురేందర్ రెడ్డి, పత్తి రాములు, కంతి శంకర్, మిట్టపల్లి భాస్కర్, సతీష్ నరసింహారెడ్డి, కట్ట అమరేందర్ రెడ్డి, కళ్లెపు యాదగిరి, నాయకులు గాజరాజుల శంకర్, శేషత్వం అమర్, బైరి మహేందర్ గౌడ్, గాజుల సారయ్య,శ్యామల శ్రీకాంత్, కృష్ణమూర్తి, పరశురాములు, స్వామి, వెంకటేష్, రాజు, క్రాంతి, భాస్కర్, భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఒడితల ప్రణవ్ బాబు ను

# కలిసిన దళితబంధు లబ్ధిదారులు







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 17:** దళిత బంధు రెండవ విడత నిధులు రావడానికి కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు కు దళిత బంధు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని,దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా అమలు చేస్తున్నామని,దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. దీంట్లో భాగంగా డైరీ ఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కొమిరెడ్డి కరంచంద్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 17:**మల్లాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే లు కొమిరెడ్డి రాములు , జ్యోతక్క ల కుమారుడు కొమిరెడ్డి కరంచంద్ పర్యటించారు. ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఎంసి డైరెక్టర్ నూతి పెల్లి రాజం కుమారుడు అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను , కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన బద్దం శంకర్ రెడ్డి కుమారుడు ఇటీవల కుంభ మేళా కు వెళ్లి కాశిలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హనుమాండ్లు, మండల అధ్యక్షులు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర భూమయ్య, శశి గౌడ్, ఆకు తోట చంద్రయ్య, కొత్తూరి మారుతి, అడ్వకేట్ సురభి అశోక్, మెట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, నిఘా రవి, గడ్డం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జి గంగారెడ్డి,ఉత్తం హనుమంతు, బద్ధం శ్రీనివాస్ రెడ్డి, బద్దం రామచందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆదర్శ వనిత నందనం

# కవిత కు జీవిత సాఫల్య పురస్కారం



**షణ్ముఖ వెలుగు మొగుళ్ళ పల్లి మండలం ప్రతినిధి మార్చి 17:** ఆమె ఇంటి పేరు “నందనం” ఆమె చేసే సామాజిక కార్యక్రమాలకు “వందనం” ఆమె ఆలోచన సదా నిత్య “నూతనం”సామాజికంగా చేసే ఆమె పోరాటం ఎందరికో “స్ఫూర్తిదాయకం” ఆమె కావాలి ఎందరికో ఆదర్శం..”సనాతన ధర్మానికి ఆమె “ఆమె ఒక “దర్పణం”అందుకే..ఆమెకు ఇచ్చారు . జీవిత సాఫల్య “పురస్కారం” అందించిన రోజా క్రియేషన్స్ సంస్థకు “అభివందనం” ఆమె... కవిత..! నందనం”

రాదురా ఏ విజయం నీకోసం నాకోసం. పోదురా నువ్వు చేసిన కష్టం ఎప్పటికైనా నీ సొంతం.. అంటూ ఓ కవి కలం నుండి జాలువారిన పదాలు.. నందనం కవిత గూర్చి లిఖించి నట్టు అనిపిస్తుంది.. కాలంతో పయనించే వారికి కానిది ఏముంది అన్నట్లు... నందనం కవిత జీవిత గమనంలో ఎన్నో సమస్యలు ఎన్నో ఒడిదొడుకులు అన్నిటిని అధిగమించి.. కాలంతో పయనించి అనుకున్నది సాధిస్తూ... మహిళా మనులందరితో “శభాష్” “కవిత” అని అనిపించుకుంది, ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఉత్తమ మహిళల జీవిత సాఫల్య పురస్కారాన్ని సగౌరవంగా స్వీకరించింది. నందనం కవిత గూర్చి ఒక్కసారి విశ్లేషిస్తే...?

హనుమకొండ అడ్వకేట్ కాలనీకి చెందిన నందనం భీమయ్య దేవాదాయ శాఖలో ఉద్యోగం చేస్తూ అనారోగ్య కారణాలవల్ల గత కొంతకాలం క్రితం మరణించాడు వారసత్వంగా అతని ఉద్యోగం నందనం కవితకు సంక్రమించింది భీమయ్య కవిత దంపతులకు ఇద్దరు సంతానం, మొదటి కుమారుడు మానసిక వికలాంగుడు భర్త మరణం కుమారుడు మానసిక వికలాంగుడు కావటంతో.. తోటి మహిళలు లాగా జీవితంలో కృంగి పోకుండా పట్టుదలతో.. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ.. ఇతరులకు ఆదర్శంగా నిలిచి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపింది.. ఆమె చేసిన సామాజిక చైతన్య కార్యక్రమాలకు గాను ఆమెను ఎన్నో స్వచ్ఛంద సేవ సంస్థలు అవార్డులతో ప్రశంసిస్తూ సత్కరించారు. ఈ నేపథ్యంలో రోజా క్రియేషన్స్ సంస్థ వారు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కళా మందిర్ లో లైఫ్ టైం అచీవ్మెంట్ (జీవిత సాఫల్య పురస్కారం) ను అతిరథ మహారథుల సమక్షంలో నందనం కవితకు అందించి ఘనంగా సత్కరించారు

ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య కార్యకర్తలు పాల్గొన్నారు,

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 17 :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ను హైదరాబాదులో సోమవారం ఆలేరు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా రవాణా శాఖ మాజీ సభ్యుడు పంతం కృష్ణ,మాజీ వార్డు సభ్యుడు జింకల రామకృష్ణ యాదవ్ లో కలిసిన వాళ్ళు ఉన్నారు.

## జర్నలిస్టుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 17:** ఆలేరు జర్నలిస్టు లపై ఆదివారం రాత్రి సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్, బస్వరాజు, అనిల్ తదితరులు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఆలేరు ఎస్సై రజినీకర్ కు ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో కానీ, బహిరంగంగా గాని వర్కింగ్ జర్నలిస్టు లను అవమాన పరుస్తూ కించపరిచే విధంగా చేసే వ్యాఖ్యలను సహించేది లేదన్నారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మొరిగాడి మహేష్, జూకంటి అనిల్, ఎర్ర జాన్సన్, ఎండి షానుర్ బాబా, సామల సిద్ధులు, ఆరే భానుప్రసాద్, తోట మల్లయ్య, ముల్లెక్కల రవి, కూళ్ల సిద్దులు, వంగరి శివ కుమార్ సీసా సాయి కుమార్ బైరి విశ్వనాథం గౌడ్, గుండు మహేందర్, గుండు మధు, చింతకింది వెంకటేశ్వర్లు, ఎలగల శ్రీను, కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా...?

కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మొగుళ్ళ పల్లి మండలం ప్రతినిధి మార్చి 17:** మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆయన స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని,ఈ సస్పెన్షన్ అక్రమం,అన్యాయం అని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. సభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంఘించ లేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితుల పట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టి అని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇంకా బిఆర్ఎస్ పార్టి మీద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇంకా ప్రతిపక్షం లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టి ఉందని వారు విమర్శించారు. అలాగే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

## కుత్బుల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా కట్టా కుమార్ నియామకం



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 17:** భారతీయ జనతా పార్టీ కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా కట్టా కుమార్ నియమితులయ్యారు. ఇంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా పనిచేసిన కట్టా కుమార్, బీజేపీని బలోపేతం చేసే దిశగా విశేషంగా కృషి చేశారు. తన నూతన బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కట్టా కుమార్ సంకల్ప బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా కట్టా కుమార్ మాట్లాడుతూ, “నన్ను ఈ గొప్ప బాధ్యతకు ఎంపిక చేసిన బీజేపీ పార్టీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలని కుత్బుల్లాపూర్ డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిస్వార్థంగా శ్రమిస్తాను,” అని తెలిపారు. పార్టీ నూతన నాయకత్వంలో బీజేపీ మరింతగా విస్తరించేందుకు ఈ నియామకం దోహదపడుతుందని కార్యకర్తలు భావిస్తున్నారు. కాగా, కుత్బుల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ బలోపేతానికి కట్టా కుమార్ తీసుకునే చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది

## అరెస్టులను రాజకీయ లబ్ధి కొరకు వాడుకోవడం సిగ్గుచేటు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 17:** పోలీసుల ముందస్తు అరెస్టులను రాజకీయ లబ్ధి కొరకు వాడుకోవడం సిగ్గుచేటని మొగిలిపేట గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గోల్కొండ రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయంలో సోమవారం రోజున మాజీ సర్పంచుల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండటంతో ముందస్తుగా మాజీ సర్పంచులు మొగిలిపేట గ్రామానికి చెందిన వనతడుపుల నాగరాజు, సిర్పూర్ గ్రామానికి చెందిన భూక్యా గోవింద్ నాయక్, హుస్సేన్ నగర్ కు చెందిన సయ్యద్ హుస్సేన్ లను సోమవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. కానీ ఇట్టి విషయాన్ని మొగిలిపేట గ్రామ మాజీ సర్పంచ్ తన రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం, రైతుల గురించి కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణి కార్యక్రమానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టులు చేశారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసుకోవడం అతని విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇలా అబద్ధాలు చెప్తూ చేసే రాజకీయం అందరికి తెలుసని, ఇలాంటి బూటకపు మాటలు కాకుండా నిజాయితీగా రాజకీయం చేయడం అలవాటు చేసుకోవాలని గోల్కొండ రమేష్ కోరారు. ఇట్టి విషయంపై పోలీసులను వివరణ కోరగా కేవలం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉంది కాబట్టి ముందస్తుగా అరెస్టు చేశామని, మరే ఇతర కారణం లేదని తెలిపారు.

## తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రక ముందడుగు

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 17:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ అన్నారు. ఇది దేశ వ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాల విజయమని బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న వారందరికీ ఇది గర్వకారణమని రామన్ గౌడ్ చెప్పారు ఈ బిల్లు ద్వారా స్థానిక సంస్థలు, విద్యా మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలగనుండటం ఒక చారిత్రక ముందడుగు ఇది దేశ వ్యాప్తంగా బీసీ సామాజిక న్యాయ ఉద్యమానికి బలాన్ని చేకూర్చే మైలు రాయిగా నిలుస్తుందని బీసీ సంక్షేమ సంఘం తరఫున ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ పరిమితుల లోనూ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.దేశవ్యాప్తంగా బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు మేము నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చెప్యాల నరేష్ ను పరామర్శించిన కుందారపు జలంధర్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 17:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన చెప్యాల నరేష్ కు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి జగిత్యాల లోని అన్విశ్రీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మేడి పల్లి మండల మాజీ జడ్పిటిసి కుందారపు జలంధర్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయెల్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ దోనిపాల శంకర్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు వారి వెంట మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్ మధుకర్ మ్యాకల రాజు ఆర్మూరి లతీఫ్ అంతడుపుల తిరుపతి టిఎవైఎస్ మండల అధ్యక్షుడు బంగారు దీపక్ మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ వేడుకను ఘనంగా జరిపించుకుందాం

**– విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి**




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి మార్చి 17:** హిందువుల ఆరాధ్య భగవంతుడైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని విశ్వ హిందూ పరిషత్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. మండలంలోని కనుకులగిద్ద గ్రామంలో సోమవారం వివిధ గ్రామల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని రామోత్సవాలు జరపాలని ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగుర వేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి భాషా బోయిన చంద్రయ్య, మాందాడి పల్లి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జూపాక అధ్యక్షులు రావుల సురేష్, రాం పురం అధ్యక్షులు కిషన్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలా పూర్ మండలం లో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు







**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండలం ప్రతినిధి మార్చి 17:** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలా పూర్ మండల పరిధిలో గల భీం పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జవ్వాజి కుమార్ మాజీ వార్డు మెంబర్లు తాళ్లపల్లి గణేష్, ఎలగం రవి, రహమతుల్లా రఫీ,గుంపుల జైపాల్ తో సహా 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రణవ్ బాబు నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినామని మాజీ సర్పంచి జవ్వాజి కుమార్ తెలిపినారు

ఇట్టి కార్యక్రమంలో కమలా పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, టి పిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వాసాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, పుల్లూరి శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, కేత్తే రవి, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, పైసా శరత్, తోట శంకర్, కుక్కల ఓదేలు, తాజుద్దీన్, కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను కాపాడలేని ప్రభుత్వం

**ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 17:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి లో సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు ను కలిసి గాజుల రామారంలో మరియు కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం నర అయినప్పటికీ గాజుల రామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు . ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ కు వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, అదే విధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైన చర్యలు ఖచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన నిందితుడి అరెస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు










**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 17:** ఈ నెల 7 న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సారంగాపూర్ మండలం నాగూరు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించే విధంగా కొన్ని చెడ్డ పనులు చేయడం జరిగింది దాడి చేసిన నిందితులను గుర్తించి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు . ఒక నిందితుడిని మాత్రమే రిమాండ్ చేయడం జరిగిందని మిగతా ముగ్గురిని కూడా రిమాండ్ చేయాలని జగిత్యాల డిఎస్పి ని జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘ నాయకులు కలిసి తెలియజేశారు . డిఎస్పి ని కలిసిన వారిలో మేడిపల్లి మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్. బీఎస్పీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి సంపత్ కుమార్. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్. కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారపల్లి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి మండల అధ్యక్షులు బంగారు దీపక్. దాసరి సతీష్. బెక్కెం శంకర్ ఎవుసం గంగాధర్ దోని పాల శంకర్, మైతాపూర్ ప్రకాష్,మారంపల్లి రవి, వాళ్ళం శెట్టి శివ ఉరుమడ్ల లక్ష్మణ్. మారంపల్లి రవీందర్. మోర్తాడ్ రాజశేఖర్ ఇప్పల భూమయ్య,తడగొండ భూమయ్య,రాజయ్య, సింగరపు గంగాధర్ అన్ని మండలాల అధ్యక్షులు నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కోరుట్ల లో శ్రీరామ నవమి ఉత్సవాలకు నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు







**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి మార్చి 17:** జగిత్యాల జిల్లా కోరుట్ల జాతీయ రహదారి వాగు బ్రిడ్జి పక్కనే ఉన్న శ్రీ సీతారామ దేవాలయంలో అయోధ్య తరహా శ్రీరామ నవమి ఉగాది ఉత్సవ వసంత నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 30 నుండి ఏప్రిల్ 06 వ తేదీ వరకు అలాగే ఏప్రిల్ 07 తేదీన శ్రీ సీతారాముల కళ్యాణం పండుగను అఖిల భారత దండి పీఠాధీశ్వరులు శ్రీ సుదర్శన దండి స్వామి సూచన మేరకు ఘనంగా నిర్వహించుటకు శ్రీ సీతారామ దేవాలయ ఆలయ కమిటీ నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, ఉగాది రోజు నుండి శ్రీరామ నవమి కలుపుకొని నవరాత్రులు ప్రతిరోజు శ్రీ సీతారామ కళ్యాణం, యజ్ఞ హోమాలు తో ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు నిర్ణయించారు ఇట్టి మహోన్నతమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు . అనంతరం కొత్తగా ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇంత గొప్పటి మహోన్నత కార్యక్రమంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుని కే సేవ చేసుకునే అవకాశాన్ని తమకు కల్పించినందుకు ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సీతారామ దేవాలయ చైర్మన్ మురళి, రవి, కటకం సునీల్, రాములు, శివ సాయి కృష్ణ, లక్ష్మీనారాయణ శ్రీరామ సేన పాల్గొని కొత్త కమిటీ సభ్యులు జక్కుల ప్రసాద్, పీసరి అనిల్, ఒడ్నాల రామారావు, కృష్ణ, రవి, పారాయణ కమిటీ సభ్యులను, శ్రీరామ యువసేన ను ఎంచుకున్నారు